# అభాగిని

రచయిత: శ్రీ వేములూరు వేంకటేశ్వర్లు
[వ్యాస సారస్వత సమితి]

"యేం చెపితేమాత్రం యేంలాభం?" అంటూ యిలా చెప్పడం మొదలుపెట్టింది—కమల.

ఆ జన్మాంతమూ, మేము తిని, యితరుల కెందరు పెట్టినా—తరుగని, ఐశ్వర్యవంతుల యింట్లో పుట్టా! డబ్బు యెక్కువ యున్నంతమాత్రాన ఆనందము, యెల్లవేళలయందు సౌఖ్యమూ, చిరాయువు—యివన్నీ యెలా!

డబ్బుకలదాన్నైనా, నా ఆశయాలు మాత్రం గొప్పవి. స్వార్థంకోసం కాక, యితరుల యందు మిక్కిలి ఆదరణచూపేదాన్ని— నాకు నిరంతర సౌఖ్యాన్ని ప్రసాదించమని, భగవంతుని వేనోళ్ల ప్రార్థించేదాన్ని.—గర్వంలేకుండా, సౌమ్యంగా జీవిత శకటమును నడపాలని నావుద్దేశ్యం.

నాకు యెక్కువకాలం యిహలోకానందం పొందాలనిపించింది—ప్రార్థించా విధిని— నా కాయదృష్టాన్ని కొంతవరకు, చవిచూపాడు. నిరంతర సౌఖ్యప్రాప్తి మాత్రం—కలుగలా?

లోకంలో సహజంగా— జరిగే విషయం చూడండి. యెందరు భారత సోదరీమణులు నామాదిరి—యిలా సౌఖ్యానికి దూరమై! నిరంతర సంతాప దావానలంలో-మగ్గిపోతున్నారో!

యెన్ని హంగులున్న వారికైనా— ఆ భగవంతుడు—యేదో ఒక లోపాన్ని కల్పించి తీరుతాడు—నాలా!

—నేను యెంత కాలం—ఒంటరి జీవితం గడపాలో! అబ్బా! నా ప్రాణవాయువులను— యీ విశ్వప్రపంచమునందు విహరించెడు—ఆ యనంతవాయువులతో గల్పి— ప్రేమ సామ్రాజ్యములోవున్న నా భర్తదగ్గరకు, త్రోవచూపించేవారు కాన్పించరే! ఒక్కజీవికూడా నాకు జతలేదే! యెవ్వరూ?

నాకు గడచిన కాలం—ఆనందమయంతో కూడడంవల్ల— నిరంతర స్వప్నదృశ్యం—అయిందే?—

పాణిగ్రహింపబడ్డ—మూడోరోజున రజస్వలనైనా! రజస్వలానంతరం—నా ప్రియభర్తను, నా ప్రేమమూర్తిగాను, జీవనాధారిగాను, నిరంతర సహకారిగాను, ఆరాధ్యదైవంగాను—చూడాలని మా యిరుగుపొరుగు—వారివల్ల తెలుసుకున్నా! నా కర్తవ్యం తెలుసుకున్నా.

* * *

నన్ను—మా అమ్మ, నాన్న కాపరానికి పంపించి, నాలుగు నెల్లయింది. నానోముః పంటయా అన్నట్టు ఆనాల్గు మాసాలు— ఆనందప్రవంగా సాగిపోయాయి! ఆయనయింట్లోవున్నంతసేపూ—హాయిగా కాలక్షేపం జరిగేది— నన్నెల్లప్పుడూ! అత్యధికంగా ప్రేమించి— నన్నుచూచి అమితానంద భరితులయ్యేవారు— నేనుం అందగత్తెలలో నుకతెగను ఒక—

రోజూ వారు వచ్చేవేళకు— గుమ్మంలోకి యెదురువెళ్లేదాన్ని. వచ్చిరావడంతోనే, తన వామహస్తం నా నడుముకుచుట్టి, కుడిచేత్తో తుమ్మెదరెక్కల్లాంటి—రేగిన—నానున్నటి కురులను దువ్వుతూ—ఆనందసంధాయకములగు నా వక్షోభములను— తన యెదకదుముకొని—తలుపు దాటగానే ముద్దాడేవారు. వారలా చేస్తుంటే నాకు 'హాయి' అనిపించేది.

లోపలికి రావడంతోనే— నామీద అమితమయిన ప్రేమదృక్కులను పరచి— నేకోరినదల్లా తెచ్చి—నేనడక్కముందే నాకిచ్చేవారు. నేను కోరినట్టు—తగిన భర్తను ప్రసాదించిన—విధికి వందన సహస్రసమర్పించా......!

యిలా యెన్నివందల సంవత్సరములయినా బ్రతకాలనిపించింది.

వసంతకాలం—వెన్నెలపిండారబోసినట్టుంది. తారామండలంలోని—రేరాజు నక్షత్రాలతో దాగుడుమూతలాడుకుంటున్నాడు. ప్రశాంతమయిన ఆ సమయంలో పవనుడు, ప్రజలకానందము నిచ్చుచూ—మందమందంగా తన గమనాన్ని సాగించుతూన్నాడు.

మామూలుగా, వారు రావడం—వారితోపాటు నేనూ లోపలికి రావడం—జరిగింది. నా కెందుకో చెప్పజాలని ఉద్రేకం కల్గింది. కావలసినపనులు పూర్తి అయినై.

రాత్రి పడకగది ప్రవేశించినంతనే— నా మనస్సమితానంద భరితమైంది. నాకు చెప్పరాని ఉద్రేకం కల్గింది—మావారితో ఆరాత్రి హాయిగా సుఖిద్దామనిపించింది. వారూ అలాచేసారు.

* * *

మా కాంపౌండులోని—ప్రకృతి— సౌందర్యం అమితానందాశ్చర్యాన్ని కూరుస్తుంది మాకు. ఆవెన్నెల రాత్రిలో—మావారితో ఉల్లాసంగా రమించాలనిపించింది.

ఆ కాంపౌండులోని—అరుగుమీద కూర్చుంటే—తెలియని, క్రొత్తక్రొత్త విషయాలు మాట్లాడుకుంటూన్నయి—మాయిద్దరి హృదయాలూ!—

ఆతోటలో—యిద్దరం యెంతోసేపు ప్రేమించుకొని—సరస సల్లాపాలతో గడిపాము.

ఆరాత్రి మావారు—నాజీవితంలో అంతవరకు చవిచూచి యెరగని విషయాలెన్నింటినో చెప్పి—సంతోషం యెలావుంటుందో! దాన్నెలా అనుభవించాలో! ప్రేమను గురించి—అనేకవిషయాలు తెలిపి—యీలోకాన్ని మర్పించారు.

వారి మనస్సులో— యెలావుందో! యేమో! వారికేముద్రేకం గలిగిందో! తనకికి అనుభవించడాని కదునుదొఱకదని కాబోలు! నన్ను తన కౌగిలి లో బంధించి—నాకుచద్వయమును—తన హృదయాని కదుముకుని—తనివితీర ముద్దాడి—నన్ను మంచముపైకి తీసుకొని.........................!—

కాలమహిమ. తెలతెలవార్తోంది. స్త్రీలు తమతమ కార్యములందు నిమగ్నులైవున్నారు. చంద్రుడు తెల్లబారిపోయాడు. యిట్టిసమయంలో నాకు 'భళ్లు', 'భళ్లు' మని—మావారి— దోకులశబ్దం వినిపించింది. భయకంపితనైపోయా. నాకుగుండెల్లో అదటుయెక్కువైంది—మతిపోయింది—మావారిక జీవించరు కాబోలనుకున్నా— మొదట్నుంచి పెంచుకున్నా— మా ప్రణయమొలక నిలా—మొదలంట నఱుకదల్చిన దైవాన్ని కొంత దూషించా! విధి దయారహితంగా—సాగుతూ సాగుతూవున్న— మా సంసారనౌక నిలా బోల్తా—కొట్టించినందుకు విలపించా?—

* * *

వారలా మంచమెక్కడంతో నాగుండె బేజారైంది—గుండె బ్రద్దలయ్యేంత దుఃఖమొచ్చింది—బావురని యేడ్చా! అయ్యో! భగవంతుడా నా జీవనాధారమైన నా ప్రియభర్తనిలా చేయమని ప్రేరేపించిన నీ హృదయదావానలం యిప్పుడు శాంతించినదా! అని పరిపరివిధాల అన్నా.

'కమలా!' అని పిల్చారు. ఆ కంఠంలో వుండే నిస్త్రాణత నాకమిత దుఃఖాన్ని కల్పించింది. నిరాశను తెల్పుతూంది. అయినా ఆధ్వని నాకాహ్లాదాన్ని కలిగించిందెందుకో! విధిగా ఆకేకతో వెళ్ళి పరిచర్య చేస్తుండేదాన్ని. ఆకేక నాగుండెల్లో యిప్పటివరకూ మెసులుతూంది.

నాముఖంలోకి— దీనంగా చూస్తూ— యిలా చెప్పారు— చీపురుపుల్లల్లాంటి హస్తాలతో నా వెంట్రుకల నిమురుతూ—

"కమలా! నన్ను పెండ్లిచేసుకుని— అమూల్యమైన నీజీవితాన్ని, నీఅందాన్ని—పాడుచేసుకున్నావు. నీ అందానికి తగిన ఆనందాన్ని—యివ్వని ఆ భగవంతుడు మనకే వ్యతిరేకించినప్పుడు—మనమెంత? ఇంతవరకు నాతో నీవు, నీతో నేను అనుభవించిన సౌఖ్యమే మనకు ప్రాప్తి. అనుభవించినది—కొద్దికాలమైనా—విలువలేనిది—యిహ నాకాలం దగ్గఱకొచ్చింది." అని వారంటే నాగుండె వ్రేలిపోయింది.

అట్టిస్థితిలో వారిని చూస్తుంటే — యెనలేని ఆలోచనలు కల్గుతూన్నయి. కట్టతెగిన యేరులాగ—దుఃఖం పొంగి పారలిపోతుంది. బావురుమని యేడ్చా—చిన్నపిల్లలా!

కమలా! కమలా! కమలా! అని పెద్దగా పిల్చారు. ఆకేకలు నన్నదలగొట్టాయి. అహోరాత్రాలు—దగ్గరుండి—పరిచర్య చేసి నా—నొంటరిగా వున్నా—నాకు భయంలేనిదే యీ కేకల్తో—నాకు భయం కల్గింది. నాకు దిక్కేమిటి! అనిపించింది. ఆ మాటే కేకలతోటే, యీ విశాలప్రపంచాన్ని విడిచి పెట్టారు— నాప్రణయకుసుమం రాలిపోయింది.

కాళ్ళు, చేతులు తిమ్మిర్లెక్కి, కండ్లెర్రబడ్డాయి. నాలుక పొడారిపోయింది. గుండెల్లో ధూమశకటాలు పరుగెత్తినట్టయింది. నన్ను అమితాదరణతో ప్రేమించే—నా ప్రియభర్తకూ— నాకూకల్గిన—యీశాశ్వతి వియోగానికి—నాహృదయంలోని మంతి టుప్పు, టుప్పు'మని—మ్రోగింది. ప్రపంచమంతా—భీకరంగా కనిపించింది. ఆత్మహత్యకు ప్రయత్నించా! కాని నా ప్రయత్నం—నిష్ప్రయోజనమైంది.

* * *

నాడు పదిహేనో రోజు— వారు గతించి. యింట్లో జరుగవలసిన విధానం జరుగుతోంది. పౌరోహితుడు—జలపాతంలా— కుర్పించాడు మంత్ర వర్షాన్ని.

నన్ను రేవుకు తీసుకువెళ్ళి— నిత్యశృంగారంగావుండే— నా గాజుల్ని—తీసారు. సూత్రం తొలగించారు. వుండవలశ్ని వస్తువులను లేకుండా చేస్తే—యెలావుంటుంది—అరేదం. అప్పుడు నేనొక—కురూపికంటె హీనమనిపించింది.

యెందుకు యిలాచేయడం? అని అనేక విధాలాలోచించా! యిది సంఘనియమంఅని తెలుసుకున్నా. యీసంఘానికీ యధికారం యెందుకు కలగాలి? అందువల్ల యీపాడు సంఘానికి వచ్చేలాభం? ఆహా యేమి సంఘం!—

నిత్యశృంగారంగా—వుండే భారత సోదరీ మణుల, అందాన్నిలా దగ్ధంచేస్తే— మాఘసుర యీ సంఘాలకు యెందుకు తగలదా? అనిపించింది—

అలాచేసినందువల్ల లాభం? సూన్యం. యీసంఘం—బ్రాహ్మణ వితంతు— సోదరీమణులపట్ల మరీ విపరీతం. శిరఃఖండన—కంటె అధికమయిన కేశఖండన కావించి కురూపిని—చేస్తారు. మానవులకు ప్రధానాంగము లేకపోతే—యెలాగో! అందువలకు— యీకేశ ఖండనను—అలా—అనుకోరు. యేమైనా యీపని చేస్తారు.

ఒకప్రక్క— అనురాగపూరితుడైన— ప్రియభర్తను మగణిచినందుకు— మనసులోనున్న మహదాశయాలు మట్టిలోకలసి—మాయమైనందుకు— చింతిస్తుంటే— హృదయానికి హృదయమిచ్చి— ప్రాణానికి ప్రాణమిచ్చి ప్రేమించి తన్మయత్వము నొందించే—భర్త పోగా—పైగా వీరిలా చేస్తే వారి ఘోష నాలోచించలేని యీసంఘ మూర్ఖతను యెవరు మెచ్చుకొను!...

యిలాంటి విషయాలన్నింటినీ—తలచుకొని— కుమిలి కృశించిపోయాయిసహ యీ జీవితాన్ని యీ విశాల ప్రపంచంనుంచి—వేరుపర్చి నాప్రేయసిదగ్గరకు పోయి—సదానందం అనుభవిందామని నిశ్చయించుకున్నా.—!

అని కమల యిలా చెపుతూవుంటే— పాపం ఆమె జీవితంలో—ఆనందం తనివితీర—అనుభవించే ప్రాప్తిలేకపోయిందని—ఘోరమయిన మృత్యువు నేడు రోక్కటానికి సిద్ధపడిందని—నాకు అమితమయిన జాలి కలిగింది...............

ఆమెను కొంతవరకు—ఓదార్చా! కాని ఆమె యొక్క దుఃఖప్రవాహము— నేనోదార్చిన కొద్దీ— పొంగి పొరలిపోయింది. యేకోదరుల్లా పెరిగి,— వాత్సల్యపూరితంగా—పెరిగిన మా—స్నేహలత'— యిహ తెగిపోయిందని కాబోలు అని విచారవదనముతో ఆ యభాగిని—కమలయొక్క—విషాదగాధ చెప్పింది మా ఆవిడ—విమల,—నాతో—! భోజనానంతరం. తమలపాకుల చిలకలను చేతికందిస్తూ!

## కథకులకు మనవి

కథాంజలికి కథలు పంపేవారు రెండు పుటలకు ఎక్కువలేకుండా వుండేలాగ చూడాలి. కథలు తప్ప వ్యాసాలు ప్రకటింపబడవు. కథలు సమాజ జీవనానికి సంబంధించినవిగా వుండాలి. సీరియల్ కథలు వేయబడవు.

—మేనేజరు.